క్లుప్తంగా

నేడు రేషన్‌కార్డుల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాలులో మంగళవారం సాయంత్రం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన రేషన్‌కార్డులు పంపిణీ చేయనున్నట్లు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ధర్మారెడ్డిపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. సమావేశంలో మండల, పట్టణ అధ్యక్షులు పాక మల్లేశ్‌యాదవ్, భారత లవకుమార్, జిల్లా నాయకుడు తడక వెంకటేశం, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, సుర్వి వెంకటేశ్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, తోట శ్రీనివాస్, బండారు ప్రకాశ్‌రెడ్డి, కాసుల అంజయ్య, ఉపునూతుల వెంకటేశం, ఈదయ్య, రెవెల్లి యాదయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



సుధాకర్‌ను సన్మానిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెద్దల సుధాకర్, ప్రధానకార్యదర్శిగా కుక్క బాలనర్సింహ, ఉపాధ్యక్షుడిగా నల్ల లింగస్వామి, కుక్క శివ, ముటపురం రవి, సహాయకార్యదర్శులుగా పెద్దల శ్యామ్‌బాబు, నల్ల మహేందర్, క్రీడల కార్యదర్శిగా కుక్క అరుణ్, పెద్దల నవీన్, ప్రచారకార్యదర్శిగా కొమ్ము ఎల్లేశ్, కుక్క వినోద్, సాంస్కృతిక నల్ల శివ, కుక్క సంపత్, సహాయకార్యదర్శిగా ఓరుగంటి రాకేశ్, గౌరవ అధ్యక్షుడిగా కరగల్ల కుమార్, కుక్క స్వామి, గౌరవ సలహాదారునిగా పెద్దల చక్రపాణి, చెరుకు వెంకటేశ్, పోతగల్ల శ్రీను ఎన్నికయ్యారు. సమావేశంలో మాదిగ మహాజన సంఘం నాయకులు నల్ల లక్ష్మణ్, ఎర్ర భిక్షపతి, కుక్క దానయ్య, కొమ్ము ఊషయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి



రోడ్డుపై నిరసన తెలుపుతున్న నాయకులు

రామన్నపేట : రామన్నపేట–పెద్దకాపర్తి గ్రామాల మధ్య ధ్వంసమైన ఆర్‌అండ్ బీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ పలువురు నాయకులు సోమవారం నిరసన తెలిపారు. అనంతరం డీఈ సురేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య, ఎర్ర కాటమయ్య, బాలగొని నర్సింహ, గోపగోని సహదేవ్, పొట్లచెర్వు నాగయ్య, శానగొండ వెంకటేశ్వర్లు, రామలింగం, సంజీవరెడ్డి, మల్లేశం, అంజయ్య, రామచంద్రం, శేఖర్, మల్లేశం, స్వామి, భిక్షం, మారయ్య, మల్లయ్య, సత్తయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షూ, టై, బెల్టులు పంపిణీ



విద్యార్థులకు షూ అందజేస్తున్న నాయకులు

రామన్నపేట : మండలంలోని పల్లివాడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గంగుల వెంకటరాజిరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జీవీఆర్‌ఆర్ యువసేన ఆధ్వర్యంలో షూ , టై బెల్టులు పంపిణీ చేశారు. చౌటుప్పల్‌లోని అమ్మానాన్న అనాథాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కడమంచి సంధ్యస్వామి, కదారి సత్తయ్య, గంగుల నర్సింహారెడ్డి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మేకల మల్లేష్, నాగులంచె నరేష్, బొంగు కుమార్, కర్రె స్వామి, మేడి మల్లేష్, దండిగ అంజయ్య, కళ్లెం ఉపేందర్, వినయ్, నాంపల్లి కిరణ్, భాష తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన గుడిసె పద్మను సోమవారం ఆమె చిన్ననాటి మిత్రులు పరామర్శించారు. వైద్య ఖర్చులకు రూ. 50 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కె చాంద్ పాషా, పర్జిత, రజియా, ధనలక్ష్మి, మమతా, లలిత పలువురు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

మొగిలిపాకలో..

మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన మొగిలిపాక నర్సమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. సోమవారం మృతురాలి కుటుంబాన్ని పులిపలుపుల రాములు గౌడ్ పరామర్శించి రూ. 5 వేల అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి సత్తిరెడ్డి, పబ్బు ఎల్లయ్య, మోగిలిపక పాపయ్య,మోగిలిపక నర్సయ్య, గుండాల సాయి, గోపాల్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై మురుగు.. దుర్గంధంతో పరుగు



రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 19వ వార్డు పరిధిలో గాంధీపార్క్– చిన్నకొండూర్ రోడ్డు నుంచి హ్యాండ్లూమ్ మార్కెట్ మీదుగా బస్టాండ్‌కు వెళ్లే దారిలో రోడ్డుపై మురుగు నీరు పారుతోంది. పది రోజులుగా మురుగు నీరు రోడ్డుపై పారుతున్న పట్టించుకోవాల్సిన మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఈ రోడ్డు మార్గంలో గల ఓ దుకాణానికి చెంది న డ్రెయినేజీ పైప్ జామ్ అవ్వడంతో మ్యాన్‌హోల్ నుంచి మురుగు నీరు లీకై రోడ్డుపై పారుతుందని పలువురు వాపోతున్నారు. మురుగు నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుండడంతో ప్రజలు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దోమలు, ఈగలు వ్యాప్తిచెంది రోగాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మురుగునీరు రోడ్లపై పారకుండా చర్య తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అసంపూర్తిగా పాఠశాలల భవనాలు



అసంపూర్తిగా పాఠశాల భవనం

తుర్కపల్లి : మండలంలోని వాసాలమర్రి గ్రామంలో నిర్మిస్తున్న ప్రాథమిక, జెడ్పీ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పాత పాఠశాలల భవనాలు మరమ్మతులకు గురికావడంతో గత ప్రభుత్వం రెండు పాఠశాలలకు నూతన భవనాలు మంజూరు చేసి రూ. 3.23కోట్లు కేటాయించింది. దీంతో 2023లో భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభించి రెండేళ్లు గడుస్తున్న స్లాబ్ వరకే పనులు పూర్తయ్యాయి. అయితే ప్రాథమిక పాఠశాలను బీసీ కమ్యూనిటీ హాల్‌లోని ఒక గదిలో.. ఉన్నత పాఠశాలను మరమ్మతులకు గురైన తరగతి గదుల్లోనే నిర్వహిస్తున్నారు. పనుల్లో జాప్యం జరుగుతుండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పాఠశాలల భవనాలు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనుల పరిశీలన



ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఆలేరు: పట్టణంలోని పలు వార్డుల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పరిశీలించారు. గడువులోపు నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. అనతరం 12వ వార్డులో తడి,పొడి చెత్త వేరే చేయడం, అంటువ్యాధుల వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

ఆలేరు: ఆలేరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్, పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు జోసఫ్, దశమంతరెడ్డి, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు రావుల సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు దూడల వెంకటేష్,పోరెడ్డి రంగయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని అంతమ్మగూడెం, దోతిగూడెం, జిబ్లక్‌పల్లి, కనుముకుల, దంతూర్, వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి గ్రామాల్లో రూ.2.61 కోట్ల హెచ్‌ఎండీఏ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల పనులకు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల నేరవేరిందని అన్నారు. సన్నబియ్యం, రేషన్‌కార్డులు, రైతుభరోసా, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అందజేస్తున్న ఘనత రేవంత్ రెడ్డిదేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. పిలాయిపల్లి కాలువ నుంచి లిఫ్ట్‌ద్వారా సాగునీరందించాలని అంతమ్మగూడెం, దోతిగూడెంకు చెందిన రైతులు ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, హెచ్‌ఎండీఏ ఏఈ వెంకన్న, పీఆర్ ఏఈ దామోదర్, ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు తడక వెంకటేశం, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేశ్, భారత లవకుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు మర్రి నర్సింహారెడ్డి, సామ మోహన్‌రెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి, మన్నె వెంకట్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు సుర్వి వెంకటేశ్, మద్ది అంజిరెడ్డి, లాలయ్య, మండల ప్రధానకార్యదర్శి తోట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య, అనిరెడ్డి జగన్‌రెడ్డి, పక్కీరు మల్లారెడ్డి, పక్కీరు నర్సిరెడ్డి, బోదాసు చిన్న ఈదయ్య, అంబరీష్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బాలెం మల్లేశ్, బొడిగె శంకరయ్య, చిన్నలచ్చి లింగస్వామి, దోటి కుమార్, కూసుకుంట్ల కొండల్‌రెడ్డి, జింక జంగయ్య, రావుల లింగస్వామి, బండ మురళి, మల్లారెడ్డి, పగడాల నర్సింహ, గోరుకంటి రవీందర్, మాకోలు శ్రీను, మచ్చ కృష్ణ, కొమిరె విజయ్, శివశంకర్, వెంకటేశ్, బాలరాజు, కుమార్, శేఖర్, శివ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అంతమ్మగూడెం, దోతిగూడెం, జిబ్లక్‌పల్లి, దంతూర్, కనుముకుల, వంకమామిడి గ్రామాల్లోని ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. దోతిగూడెం, ధర్మారెడ్డిపల్లి గ్రామాల్లో వాటర్ ప్లాంట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేశ్, నాయకులు తడక వెంకటేశం, కళ్లెం రాఘవరెడ్డి, మర్రి నర్సింహా రెడ్డి, సామ మోహన్‌రెడ్డి, సుర్వి వెంకటేశ్, బాలెం మల్లేశ్, పగడాల నర్సింహ, రావుల లింగస్వామి, కొండల్ రెడ్డి, పాక జంగయ్య, శివశంకర్, చొక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో అధికారుల తనిఖీలు



మోత్కూరు బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు



రాజాపేట గురుకుల పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న చేనేత జౌళిశాఖ ఏడీ శ్రీనివాస్

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలోని సంక్షేమ వసతి గృహాలను సోమవారం రాత్రి అధికారులు తనిఖీలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి అధికారులు భోజనం చేశారు. బీసీ బాలుర వసతి గృహాన్ని జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్యతో పాటు మున్సిపల్ కమిషనర్ కే.సతీష్‌కుమార్‌లు, కస్తూర్బా పాఠశాలలో జిల్లా పశువైద్యాధికారి ఎం.మోతిలాల్ నాయక్, ఎస్సీ బాలికల హాస్టల్‌ను మండల విద్యాధికారి టి.గోపాల్‌రెడ్డి, బీసీ బాలికల వసతి గృహాన్ని యాదయ్య, ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తహసీల్దార్ జ్యోతి, ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలను ఎంపీడీఓ బాలాజీ తనిఖీ చేశారు. వారి వెంట వార్డెన్లు జ్యోతి,రాజాలుభాయ్ పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సోమవారం రాత్రి చేనేత జౌళిశాఖ ఏడీ శ్రీనివాస్ తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. నిత్యావసర సరుకులను పరిశీలించారు. రాత్రి విద్యార్థులతో కలిసి బసచేశారు. ఆయనవెంట పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్ ఉన్నారు.

బొమ్మలరామారం: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలకిల విద్యాలయం వసతి గృహాన్ని సోమవారం ఎంపీడీవో రాజా త్రివిక్రమ్ తనిఖీ చేశారు. వసతి గృహంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ చంద్రకళ, సరిత, జ్ఞానేశ్వరి ఉన్నారు.

చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న లీగల్ టీమ్ సభ్యులు

మోత్కూరు : చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని లీగల్ టీమ్ సభ్యులు కోక సబిత, కానుగంటి శ్రీశైలం, బత్తుల గణేష్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యా హక్కు చట్టం, గృహహింస నిరోధక చట్టం, బాల్య వివాహాలు, మాదక ద్రవ్యాలు, డ్రగ్స్, చెడు వ్యసనాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ రమ్య ఉపాధ్యాయులు సుజాత, రమ్య, గాంధీ లక్ష్మి, జ్యోతి, శ్రీదేవి, ప్రియాంక, మహేశ్వరి, లక్ష్మీదేవి, లక్ష్మీబాయి, వసుంధర, మౌనిక, పద్మ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి



మాట్లాడుతున్న మహేందర్ గుప్తా

వలిగొండ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థులను నిలపాలని వారి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోళ్ల సుదర్శన్, కొప్పుల యాదిరెడ్డి, బందారపు లింగ స్వామి , రాచకొండ కృష్ణ, ఎలిమినేటి వెంకటేశం, కందుల తానేష,బచ్చు శ్రీనివాస్, పాక పుల్లయ్య, బంధారపు రాములు, మంద నరసింహ, రామనర్సు,మైసొల్ల మచ్చగిరి, గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు, లోడే లింగస్వామి, ఎదురుగట్ల వెంకటేశం, అమరేందర్, బుంగమట్ల మహేష్, పల్లెర్ల నరసింహ, కొత్త రామ చంద్రు, పాతకోట నరేష్, పెద్ద కిట్టు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి

భువనగిరిటౌన్ : సీపీఐకి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నానని పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. సోమవారం పట్టణంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారానికి నిర్వహించే ఉద్యమాల్లో పెద్ద ఎత్తున ప్రజలను మమేకం చేస్తూ పార్టీ నిర్మాణానికి అనేక శాఖలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంగళవారం వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించనున్న మహా సభకు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరు రాజయ్య, ఏషాల అశోక్ , దాసరి లక్ష్మయ్య, బండిరాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వినతులు స్వీకరించాలి

భువనగిరిటౌన్ : ఎస్సీ, ఎస్టీల సమస్యలపై నెలలో ఒక రోజు ఎదో అన్ని మండల కేంద్రాల్లో వినతులు స్వీకరించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ వీరారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దుబ్బ రామకష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవేందర్ మాదిగ, కోళ్ల జహంగీర్ మాదిగ, బండారి శివశంకర్ మాదిగ, మేడి కోటేష్ మాదిగ , సాయి మాదిగ పాల్గొన్నారు.

నట్టల నివారణ మందులు పంపిణీ చేయాలి

గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేయాలని కోరుతూ గొర్రెల, మేకల పెంపక దారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమ వారం అదనపు కలెక్టర్ భాస్కర్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల నరసింహ, బండారు నరసింహ, సహాయ కార్యదర్శి నారీ వెంకటేష్, గుండమోని ఐలయ్య, క్యాసాని నవీన్, భీమగోని బాలరాజ్, పాక జహంగీర్, బాలయ్య, ఎల్లంలా వెంకటేష్, గంగాదేవి మల్లేష్ పాల్గొన్నారు.

మత్స్య సొసైటీ సభ్యత్వం ఇవ్వాలి

మత్స్య సొసైటీలో ముదిరాజ్‌లకు సభ్యత్వం ఇవ్వాలని కోరుతూ తుమ్మలగూడెం గ్రామానికి చెందిన ముదిరాజ్ కు లస్తులు సోమవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు.

భారత్ గ్యాస్ ఏజెన్సీపై ఫిర్యాదు

మోత్కూరు : మోత్కూరు భారత్ గ్యాస్ ఏజెన్సీ గ్యాస్ వినియోగదారులకు డోర్ డెలివరి చేయకుండా బిల్లుపై అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ తెలంగాణ వినియోగదారుల సంఘాల రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య సోమవారం అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాని ఫొటో పెట్టాలని ..

ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాని ఫొటో పెట్టే విధంగా చర్య తీసుకోవాలని కోరుతూ బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు పోచం సోమయ్య సోమవారం అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రధాని ఫొటో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టి గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ముఖ గుర్తింపు ద్వారా పింఛన్ల పంపిణీ

రామన్నపేట : రాష్ట్రప్రభుత్వం చేయూత పథకం ద్వారా ఇచ్చే పింఛన్లను ముఖ గుర్తింపు పద్ధతి ద్వారా ఇచ్చే కార్యక్రమాన్ని సోమవారం రామన్నపేట సబ్ పోస్టాఫీసులో ఎంపీడీఓ ఎ. రాములు కార్యక్రమంను ప్రారంభించారు. పర్యవేక్షించారు. ఆయనవెంట టీజీ ఆన్‌లైన్ కోఆర్డినేటర్ అంజయ్య, పోస్టల్ సిబ్బంది మనోహర్, మతిన్ ఉన్నారు.

గర్భిణులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



సంఘ మిత్ర స్వచ్ఛంద సంస్థ అందజేసిన న్యూట్రిషన్ కిట్లతో గర్భిణులు

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంఘ మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గర్భిణులకు సోమవారం ఉచితంగా న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎమరాల్డ్ అధ్యక్షుడు బొట్ల సంపత్ మాట్లాడుతూ గర్భిణులకు 9నెలల పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అందించాల్సిన సమతుల్య ఆహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ డైరెక్టర్ నిహారి, వైద్యులు విజయ్, మోసెస్ రాజ్, బొట్ల నర్సింహ, రామస్వామి, భూమండ్ల బంగారి, రేగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నాయకులు



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్‌రావుతో బీజేపీ నాయకులు

భువనగిరి : బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలువురు బీజేపీ నాయకులు సోమవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్‌రావును హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. ఆయనను కలిసిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి, పడాల శ్రీనివాస్, పాశం భాస్కర్,వేముల అశోక్,నాయకులు తాడూరి శ్రీనివాస్, అంబటి తరుణ్ తదితరులు ఉన్నారు.

కిక్కిరిసిన బస్సు.. కొంత మందిని దించేసిన కంట్రోలర్లు

చౌటుప్పల్ : చౌటుప్పల్ ఆర్టీసీ బస్‌స్టేషన్ లో సోమవారం సాయంత్రం నల్లగొండకు వెళ్తున్న ఆర్డీనరీ బస్సులో ప్రయాణికులు కిక్కిరిసి ఎక్కారు. కెపాసిటికి మించి ప్రయాణికులు ఎక్కి బస్సు డోర్‌కు వేలాడుతుండడంతో బస్సు డ్రైవర్ గమనించి బస్సును అక్కడే ఆపేశారు. డోర్‌లో వేలాడుతున్న ప్రయాణికులను దిగాలని కోరారు. ప్రయాణికులు దిగకుండా అలాగే డోర్‌కు వేలాడుతుండడంతో అక్కడే విధుల్లో ఉన్న ఆర్టీసీ కంట్రోలర్లు గమనించి ప్రయాణికులను మరో బస్సులో వెళ్లాలని వారికి నచ్చజెప్పారు. కొంతమంది ప్రయాణికులు మరో బస్సు రాకపోతే ఎలా వెళ్లాలని.. బస్సుల సంఖ్యను పెంచాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.



ప్రయాణికులతో మాట్లాడుతున్న ఆర్టీసీ కంట్రోలర్లు

బీజేపీ ఆధ్వర్యంలో సంబురాలు

భువనగిరి : పహల్గాంలో భారత సైన్యం ఉగ్రవాదులను హతం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వినాయక చౌరస్తా వద్ద బాణ సంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చందా మహేందర్ గుప్తా, రత్నపురం బలరాం, మాయ దశరథ, సుర్వి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, నీలం రమేష్, మహమూద్, కోటేష్,జనగాం నర్సింహ చారి, శ్రీశైలం, సతీష్, కృష్ణ చారి, మల్లికార్జున్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులను తొలగిస్తే ఉద్యమిస్తాం

భువనగిరిటౌన్ : బోగస్ పింఛన్ తొలగించాలనే పేరుతో అర్హుల పింఛన్లు తొలగిస్తే ఉద్యమిస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్‌పీఆర్‌డీ జిల్లా కమిటీ నాయకులు హెచ్చరించారు. పట్టణ కేంద్రంలో సోమవారం ఆ సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సురుపంగ ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్, బోల్లపెల్లి స్వామి, కొత్త లలిత, వరమ్మ ఉన్నారు.

రోడ్డంతా కంకరమయం

- అధ్వానంగా పడమటిసోమారం – పల్లెగూడెం రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



కంకరతేలి అధ్వానంగా మారిన పల్లెగూడెం రోడ్డు

బీబీనగర్ : మండలంలోని పడమటిసోమారం–పల్లెగూడెం గ్రామానికి వెళ్లే రోడ్డంతా కంకర తేలి గుంతలమయంగా మారి అధ్వానంగా తయారైంది. దీంతో ఈ మార్గం గుండా వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పల్లెగూడెం గ్రామస్తులు నిత్యం పడమటిసోమారం మీదుగా బీబీనగర్ మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తారు. అయితే బీబీనగర్ నుంచి పడమటి సోమారం బీటీ రోడ్డు ఉండగా అక్కడి నుంచి పల్లెగూడెం వరకు సుమారు మూడు కిలోమీటర్ల వరకు కంకర రోడ్డు ఉంది. ఈ రోడ్డంతా గుంతమయంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధ్వానంగా ఉన్న రోడ్డుపై ప్రయాణం సాగించలేక రాఘవాపురం– రుద్రవెల్లి మీదుగా మండల కేంద్రానికి పల్లెగూడెం గ్రామస్తులు రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో మండల కేంద్రానికి చేరుకోవడానికి 5కిలో మీటర్లు అదనంగా ప్రయాణం చేయాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిలిచి ప్రమాదాలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు.

నిలిచిన బీటీరోడ్డు పనులు

పడమటిసోమారం– పల్లెగూడెం రోడ్డును బీటీ రోడ్డు గా మార్చేందుకు 2023 లో అప్పటి ప్రభుత్వం రూ.2.60కోట్లు మంజూరు చేసింది. దీంతో అదే ఏడాది అక్టోబర్‌లో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. దీంతో పల్లెగూడెం గ్రామం నుంచి వెంకిర్యాల– రాఘవాపురం రోడ్డు చౌరస్తా వరకు సుమారు 2కిలో మీటర్ల మేర బీటీ నిర్మాణం చేపట్టారు. అక్కడి నుంచి సుమారు మూడు కిలోమీటర్ల దూరం ఉన్న పడమటిసోమారం గ్రామానికి రోడ్డు పనులు నిలిచిపోయాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంకిర్యాల– రాఘవాపురం రోడ్డు చౌరస్తా నుంచి పడమటిసోమారం వరకు నిలిచిపోయిన రోడ్డు పనులను పూర్తి చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డు పనులు చేపట్టాలి

వర్షాకాలం కావడంతో పడమటిసోమారం నుంచి పల్లెగూడెం వచ్చే రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారి కంకర తేలి అధ్వానంగా ఉ ంది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించలేక ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి నిలిచిపోయిన బీటీ రోడ్డు పనులు పూర్తయ్యేలా చూడాలని కోరుతున్నాం.

– సామల ప్రవీణ్‌రెడ్డి, పల్లెగూడెం